# అతివేగంగా వాహనాలు నడపవద్దు

- రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఎస్సై

**మంథనిరూరల్:** విద్యార్థులు బైక్‌లపై ప్రయాణించేటప్పుడు అతివేగంగా వాహనాలు నడపటం వలన ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను శోకసముద్రంలో ముంచవద్దని ఎస్‌ఐ ఉపేందర్‌రావు సూచించారు. మల్లెపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్‌లపై ట్రిపుల్ రైడ్ చేయవద్దని, హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని సూచించారు. అదేవిధంగా కళాశాల వద్ద షీటీంల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సర్పంచ్ పుట్ట శైలజ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వారు ఎంతో వృద్ధిలోకి రావాలనే ఆలోచనతో కళాశాలకు పంపిస్తున్నారన్నారు. వాహనాలపై ప్రయాణించేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలకు గురవుతారన్నారు. దీంతో వారి తల్లిదండ్రుల ఆశలు నిరాశలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎస్‌ఐ

## ముత్తారంలో..

**ముత్తారం:** రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మండలంలోని కాసర్లగడ్డ నుంచి పారుపల్లి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుబురు మొక్కలను, ముళ్ల పొదలను ఎస్‌ఐ చుంచు రమేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్ అధ్వర్యంలో సోమవారం తొలగించారు.

ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలలో పోలీసులు కల్పించిన అవగాహణను ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలన్నారు. ప్రతి వాహనదారుడు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, రాజులు పాల్గొన్నారు.

## రామగిరిలో..

**రామగిరి:** రక్షణ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం పోలీస్‌ల ఆధ్వర్యంలో మండలంలోని పన్నూర్ నుంచి తెలంగాణ సెంటర్ వరకు ఆటో ర్యాలీని నిర్వహించారు.

ఎస్‌ఐ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 24 January 2017
epaper.andhrajyothy.com//c/16328134

# హెల్మెట్ ధరించడం తప్పనిసరి

- సర్పంచ్ పుట్ట శైలజ, ఎస్‌ఐ ఉపేందర్ రావు



మాట్లాడుతున్న సర్పంచ్ పుట్ట శైలజ

**మంథని రూరల్ :** యువకులు రోడ్డు భద్రత పాటించాలని, హెల్మెట్ దరించడం తప్పని సరని అప్పుడే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని, సర్పంచ్ పుట్ట శైలజ, ఎస్‌ఐ ఉపేందర్ రావు పేర్కొన్నారు. మండలంలోని మల్లెపల్లి గ్రామశివారులో ఉన్న మంథని డిగ్రీ కళాశాలలో సోమవారం 28వ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని కఠిన నిర్ణయలు తీసుకుంటుందనీ, ప్రతి ఒక్కరూ తప్పకుండా వాహన ధ్రువపత్రాలు కలిగిఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, ఐక్యూఏసీ కృష్ణప్రసాద్, ఎన్‌సీసీ అధికారి జీ.శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌ఎస్ఎస్ అధికారి సురేశ్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలి

**రామగిరి :** ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రామగిరి ఎస్‌ఐ శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు. రక్షణ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సెంటినరీకాలనీ ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ దేవయ్య, సతీశ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ పెద్దపల్లి Tue, 24 January 2017
epaper.namasthetelangaana.com//c/16339114